# పాలకుర్తి వాణి

మన పల్లె.. మన ముచ్చట్లు




పెళ్లి సంబంధాలు బలపడడానికి పరిచయ వేదిక : బండి 2

సంపుటి : 01 | సంచిక : 316 | వరంగల్ | ఆదివారం, 27 సెప్టెంబర్ 2026 | పేజీలు : 02

## జిల్లా కేంద్రంలో మంత్రి పొంగులేటి పర్యటన

- **డబుల్ బెడ్ రూం, ఉద్యోగులకు నియామక పత్రాల అందజేత**
- **ఒకే వేదికపై మంత్రి, పల్లా**







**జనగామ, పాలకుర్తి వాణి :** శనివారం జిల్లా కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయంతో పాటు పలు అభివృద్ధి పనుల శంకుస్థాపన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా రాష్ట్ర గృహ నిర్మాణం, రెవెన్యూ, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి హాజరై, జ్యోతి ప్రజ్వలన గావించి కార్యక్రమాన్ని ఆరంభించారు. మున్సిపాలిటీకి చెందిన రూ. కోటి 77 లక్షల విలువ గల 16 చెత్త సేకరణ నూతన ఆటోలకు, జేసీబీకి మంత్రి జెండా ఊపి ప్రారంభించారు. శానిటరీ వర్కర్లు (30) మంది, డ్రైవర్ లు (20), ఎలక్ట్రీషియన్ లు (4)తో కలిపి మొత్తం (54) మంది అభ్యర్థులకు నియామక పత్రాలను అందించారు. అనంతరం రూ. రెండు కోట్ల విలువ గల మున్సిపల్ డంపింగ్ యార్డ్ షెడ్ అండ్ మెషినరీ పనులు, అలాగే రూ. 38 కోట్ల విలువ గల మురుగు నీటి శుద్ధి ప్లాంట్ (ఎస్‌టీపీ) పనులు, జిల్లాలోని తరిగొప్పుల మండలంలో రూ. 2.25 కోట్ల విలువ గల తహసీల్దార్ కార్యాలయ నూతన భవన నిర్మాణ పనులు, జిల్లాలోని బచ్చన్నపేట మండలంలోని కట్కూర్ ZPHS, MPPS పాఠశాలల్లో రూ.38.75 లక్షల వ్యయంతో భవన మరమ్మతులు, పునరుద్ధరణ పనులు, అలాగే పోచన్నపేట ఎంపీపీఎస్ పాఠశాలలో రూ.24 లక్షలతో, రామచంద్రాపురం ఎంపీపీఎస్ పాఠశాలలో రూ.23 లక్షలతో, జిల్లాకేంద్రంలోని కోర్టు వద్ద గల జెడ్పీ ఉన్నత పాఠశాల (బాలికలు) రూ. 20 లక్షల వ్యయంతో అదనపు తరగతి గదుల నిర్మాణ పనులు, అలాగే జిల్లాలోని 12 కేజీబీవీలు, 15 పీఎం శ్రీ పాఠశాలలు, 28 జెడ్పీహెచ్ఎస్ (బాలికలు) లలో రూ. 1,92,31,996 కోట్లతో అవుట్ డోర్ బాస్కెట్ బాల్ కోర్టుల నిర్మాణ పనులు, రూ. 19.25 లక్షల విలువ గల జనగామ ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి (జీజీహెచ్) ఆవరణలో అంతర్గత సీసీ రోడ్డు నిర్మాణ పనులు, రూ. 7.35 లక్షల విలువ గల జనగామ చంపక్ హిల్స్‌లోని మాతాశిశు ఆసుపత్రి (ఎంసీహెచ్)లో ఆక్సిజన్ ప్లాంట్‌కు 50 మీటర్ల సీసీ రోడ్డు పనులు, పార్కింగ్ ప్రాంతంలో గ్రావెల్ నింపడం, సెప్టిక్ ట్యాంక్ నుంచి డ్రెయిన్ వరకు పైప్ డ్రెయిన్ (యూజీడీ) ఏర్పాటు, రూ. పది లక్షలతో జనగామ ఐడీఓసీ (కలెక్టరేట్ కార్యాలయం) వద్ద పార్కింగ్ టైల్స్ వేయడం, ఫెన్సింగ్ ఏర్పాటు, రూ. 31 లక్షలతో జనగామ ఐడీఓసీ (కలెక్టరేట్ భవనం)కు ప్రహరీ గోడ నిర్మాణాల పనుల శిలాఫలకాలను మంత్రి ఆవిష్కరించి, శంకుస్థాపనలు చేశారు. MP చామల కిరణ్ కుమార్ రెడ్డి, MLA పల్లా రాజేశ్వర్ రెడ్డి, జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, డీసీపీ రాజ మహేంద్ర నాయక్, జనగామ మున్సిపల్ ఛైర్పర్సన్ కడకంచి బాలమణి, మున్సిపల్ కమిషనర్ రాజశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.


WANTED

విలేకరులు కావలెను

పాలకుర్తి వాణి దినపత్రికలో పనిచేయుటకు జిల్లా స్టాఫర్లు, మండల విలేకరులు కావలెను. తెలుగు భాషపై పట్టు, ప్రజా సమస్యలు, సమకాలీన రాజకీయాలపై అవగాహన ఉండి.. రాయగల వారికి ఇదే మా ఆహ్వానం..

9866366702, 9963261745




పాలకుర్తి
వాణి | 2
epaper.palakurthivani.com
మన పల్లె.. మన ముచ్చట్లు | ఆదివారం, 27 సెప్టెంబర్ 2026



# ఐలమ్మ ఆశయాలు స్ఫూర్తిదాయకం

- **జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝూ**

**జనగామ, పాలకుర్తి వాణి:** చాకలి ఐలమ్మ ఆశయాలు భావితరాలకు స్ఫూర్తిదాయకం అని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝూ అన్నారు. శనివారం, జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలో ఐలమ్మ జయంతి సందర్భంగా జిల్లా వెనుకబడిన తరగతుల శాఖ ఆధ్వర్యంలో కలెక్టర్ చాకలి ఐలమ్మ చిత్రపటానికి జ్యోతి ప్రజ్వలన గావించి, పూలమాలలు సమర్పించి, ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో జిల్లా వెనుకబడిన తరగతుల శాఖ అధికారి ఎన్.ఎల్. నరసింహ రావు, తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి కొలిపాక రాములు, జిల్లా పద్మ శాలి సంఘం అధ్యక్షులు వేముల బాలరాజు, కుమ్మరి సంఘం అధ్యక్షులు ఎద్నూరి బుచ్చయ్య, అభినాష్, ఇతర కుల సంఘ సభ్యులు, జిల్లా అధికారులు, ఐడిఓసి సిబ్బంది, జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.



## రికార్డు ధర పాడి లడ్డు కైవసం చేసుకున్న బోనగిరి కృష్ణ

**పాలకుర్తి వాణి, పెద్దవంగర:** సిద్ధి వినాయక యూత్ ఆధ్వర్యంలో గణేష్ నవరాత్రి ఉత్సవాలను యూత్ సభ్యులు భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్నారు. నవరాత్రి ఉత్సవాల్లో గణేష్ మండపం వద్ద ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించి శనివారం నిమజ్జన కార్యక్రమాన్ని చేపట్టారు. కార్యక్రమంలో భాగంగా లడ్డు వేలం పాట రికార్డు ధర పలికి 46,500కు బోనగిరి కృష్ణ సొంతం చేసుకున్నారు.

# పెళ్లి సంబంధాలు బలపడడానికి పరిచయ వేదిక

- **గోపా ఆధ్వర్యంలో వధూవరుల పరిచయ వేదిక**
- **గోపా రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ బండి సాయన్న గౌడ్**



**పాలకుర్తి వాణి, కరీంనగర్ :** గోపా ఆధ్వర్యంలో తెలంగాణ వ్యాప్తంగా గౌడ వధూవరుల పరిచయ వేదిక కరీంనగర్ పట్టణంలోని స్థానిక మాచర్ల గార్డెన్ సప్తగిరి కాలనీ నందు కరీంనగర్ జిల్లా " గోపా " అధ్యక్షులు అమరగాని నర్సయ్య గౌడ్ సభాధ్యక్షత జరిగిన కార్యక్రమానికి రాష్ట్ర " గోపా " అధ్యక్షులు డాక్టర్ బండి సాయన్న గౌడ్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ, ఆధునిక సమాజంలో కుటుంబ వ్యవస్థ అనేది అక్కడక్కడ చిన్నా బిన్నమవుతుంది అనేది చూస్తుంటాం. ఇలాంటి పరిస్థితుల్లో " గోపా " కరీంనగర్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో పెళ్లి చేసుకోబోయే అమ్మాయిలు, అబ్బాయిల పరిచయ వేదిక ఏర్పాటు చేయడం అభినందనీయమని అన్నారు.ఈ కార్యక్రమం స్వచ్ఛందంగా ఎలాంటి ఫీజులు లేకుండా ఏర్పాటు చేయడం ఇదే ప్రథమం. ఇలాంటి కార్యక్రమాలు ఏర్పాటు చేయడం వల్ల కాబోయే పెళ్లి సంబంధం బలపడడానికి ఎంతగానో తోడ్పడుతుంది, కుటుంబ వ్యవస్థ పటిష్టమవుతుంది. అబ్బాయి, అమ్మాయి ప్రత్యక్షంగా చూసుకుని పెళ్లి కుదుర్చుకోవడం ఆరోగ్యకరమైన పరిణామంగా ఉంటుందని తెలిపారు. ఇలాంటివి ఇంకా పెద్ద ఎత్తున జిల్లా, రాష్ట్ర స్థాయిలో నిర్వహించడానికి గోపా ముందుంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి సుమారు 500 మందికి పైగా హాజరయ్యారు. రాష్ట్ర ఉపాధ్యక్షులు ముద్దగౌని రామ్మోహన్ గౌడ్, ఆర్గనైజింగ్ సెక్రటరీ యల్మకంటి మీరయ్య గౌడ్, మాచర్ల ప్రసాద్ గౌడ్ మాజీ కార్పొరేటర్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు కోడూరి పరుశురాం గౌడ్ సర్దార్ సర్వాయి పాపన్న రాష్ట్ర అధ్యక్షులు, " గోపా " జిల్లా కోశాధికారి పరకాల మురళి గౌడ్, గౌరవ సలహాదారు పార్వతీ నర్సయ్య గౌడ్, జిల్లా ఉపాధ్యక్షులు కోడూరు మహేందర్ గౌడ్, దూలం తిరుపతి గౌడ్, నేరెళ్ల నాగయ్య గౌడ్, కోడూరి అనిల్ గౌడ్, గడ్డమీది రాజేశం గౌడ్, గుండ మల్లయ్య గౌడ్, సంయుక్త కార్యదర్శులు రంగు దేవేందర్ గౌడ్, వంగ వెంకటయ్య గౌడ్, పంజాల మల్లేశం గౌడ్, పంజాల లచ్చయ్య గౌడ్, కార్యవర్గ సభ్యులు పిల్లి సత్తయ్య గౌడ్, గుర్రం ముత్తయ్య గౌడ్, బత్తిని శ్రీనివాస్ గౌడ్, గొడిశెల శ్రీనివాస్ గౌడ్, బొమ్మ కవిత గౌడ్, మంద పరశురాం గౌడ్, దూలం అంజయ్య గౌడ్, కె ఆర్ గౌడ్స్ మ్యాట్రిమోనీ నిర్వాహకులు కన్నా సంతోష్ కుమార్ గౌడ్, మంచిర్యాల జిల్లా కోశాధికారి దుర్గం రాజేశం గౌడ్, జగిత్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి అంబటి రాజయ్య గౌడ్, కోశాధికారి గుర్రం సత్యనారాయణ గౌడ్ పాల్గొన్నారు.



## దొరల దౌర్జన్యాలపై పోరాడిన
# దీరవనిత చాకలి ఐలమ్మ

**పాలకుర్తి వాణి, పాలకుర్తి :** భూస్వామ్య దోపిడీ దొరల దౌర్జన్యాలు వెట్టిచాకిరికి వ్యతిరేకంగా పేద రైతులు అణగారిన వర్గాల హక్కుల కోసం ధైర్యంగా పోరాడిన దీరవనిత చాకలి ఐలమ్మ అని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు చిట్యాల సోమన్న, మండల కార్యదర్శి మాచర్ల సారయ్య, మండల కమిటీ సభ్యులు సోమసత్యం, మాసంపల్లి నాగయ్య,బెల్లి సంపత్, సోమ అశోక్ బాబు, సిఐటియు మండల నాయకులు పెండ్లి భాస్కర్, తోటరాజు, ఏ వెంకన్న, సమ్మన్న, ఎల్లయ్య అశోక్ పెద్దపురం తదితరులు పాల్గొన్నారు.

## పాలకుర్తిలో ఐలమ్మ జయంతి



**పాలకుర్తి వాణి, జనగామ :** పాలకుర్తిలో ఐలమ్మ జయంతి లో బిసి మేధావుల ఫోరమ్ state joint secretary డాక్టర్ కూరపాటి రమేష్, సామాజికవేత్త డాక్టర్ రాపోలు సత్యనారాయణ, సామాజిక పోరాట నేత గుమ్మడిరాజుల సాంబయ్య, ఓబీసీ రాష్ట్ర నాయకులు పులి గణేష్.(సిరి) ఏదునూరి శ్రీనివాస్. సంగి వెంకన్న. కమ్మగాని వెంకటేశ్వర్లు. కొండ్రతి కొమురుమళ్ళు. ఏడవెల్లి దండయ్య. చీలూరి అంజయ్య. రహిమాన్. నంద్యాల ఉమాకార్. రవితేజ తదితరులు పాల్గొన్నారు.



## వ్యవసాయం కార్యాలయ సామాగ్రి జప్తు

**పాలకుర్తి వాణి, జనగామ :** కోర్టు ఆదేశాల మేరకు జనగామ జిల్లా వ్యవసాయ శాఖ కార్యాలయంలోని సామాగ్రిని శనివారం జప్తు చేశారు. జనగామకు చెందిన కత్తుల రాజిరెడ్డి దీప్తి ఇంజినీరింగ్ -వెల్డింగ్ వర్క్‌షాప్‌ను నిర్వహిస్తున్నారు. సుమారు తొమ్మిదేళ్ల క్రితం ప్రభుత్వం వ్యవసాయ శాఖ ద్వారా ట్రాక్టర్లకు సంబంధించిన పరికరాలను లబ్ధిదారులకు రాయితీపై అందజేసింది. ఈ పరికరాలకు సంబంధించిన బిల్లులను ప్రభుత్వం విడుదల చేసినప్పటికీ, సంబంధిత అధికారులు,సిబ్బంది వాటిని గుత్తేదారుకు చెల్లించకుండా సొంత అవసరాలకు వినియోగించుకున్నారనే ఆరోపణలు ఉన్నాయి. దీంతో రాజి రెడ్డికి రావాల్సిన బిల్లుల చెల్లింపుపై పలుమార్లు ప్రయత్నించినప్పటికీ పరిష్కారం కాలేదని, దీంతో న్యాయం కోసం కోర్టును ఆశ్రయించినట్లు బాధితుడు స్పష్టం చేశారు. ఈ నేపథ్యంలో జిల్లా కోర్టు ఆదేశాల మేరకు వ్యవసాయ శాఖ కార్యాలయంలోని సామాగ్రిని జప్తు చేసినట్లు వెల్లడించారు.

Printed and Published by **DHEERAVATH SREENU NAIK** on behalf of DHEERAVATH SREENU NAIK, Printed at SHASHI PRINTING PRESS Flat No.58675/9/6, Ashok Nagar, Kamareddy, Tela gana, 503111., Published at 4-109/3, Palakurthy, Jangaon District. Telangana , 506252, editor DHEERAVATH SREENU NAIK. Ph : **9866366702**, RNI: TGTEL/25/A2341